



# కరపత్రం

SINCE 2014

సోమవారం జూలై 13, 2026 | సంపుటి : 2 | సంచిక : 271 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4






2 లో

## ఇక సెలవు.. అధికారిక లాంఛనాలతో
## ముగిసిన లెజెండరీ సింగర్ జానకి అంత్యక్రియలు

- అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు.
- మైసూరు సమీపంలో తుది వీడ్కోలు.
- అభిమానుల అశ్రునయన నివాళి.
- సినీ, రాజకీయ ప్రముఖుల శ్రద్ధాంజలి.
- మనువరాలు అప్సర చితికి నిప్పంటింపు.
- సంగీత ప్రపంచానికి తీరని లోటు.
- 17 భాషల్లో 48 వేలకుపైగా పాటలు.
- గానకోకిలకు కన్నీటి వీడ్కోలు.

**బెంగళూర్:**
సంగీత శిఖరం, లెజెండరీ ప్లే బ్యాక్ సింగర్ ఎస్. జానకి అంత్యక్రియలు అశ్రునయనాల నడుమ ముగిశాయి. ఆదివారం (జులై 12) సాయంత్రం మైసూరు సమీపంలోని కనియనహుండి దగ్గర కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో జానకమ్మ అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. మనువరాలు అప్సర వైద్యుల జానకమ్మ చితికి నిప్పంటించారు. తన మధురమైన స్వరంతో భారత సినీ సంగీత ప్రపంచాన్ని దశాబ్దాల పాటు ఓలలాడించిన గానకోకిలను కడసారి చూసేందుకు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. భౌతికంగా జానకమ్మ మన నుంచి దూరమైనా.. పాటల రూపంలో ఆమె మనతో ఉంటారని స్మరించుకున్నారు. అంతకముందు జానకమ్మ భౌతికకాయాన్ని అభిమానుల సందర్శనార్థం మైసూరులోని మహారాజా కాలేజీ గ్రౌండ్?లో ఉంచగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు హాజరై నివాళులర్పించారు.

**గాన కోకిల కన్నుమూత:**
సినీ సంగీత పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. లెజెండరీ సింగర్, గానకోకిల ఎస్. జానకి గొంతు మూగబోయింది. గతకొంత కాలంగా వయోభారం, తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధ పడుతోన్న ఆమె మైసూర్?లోని ఓ ప్రముఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం (జులై 11) కన్నుమూశారు.
జానకి మనువరాలు అప్సర వైద్యుల ఇన్స్టాగ్రామ్ వేదికగా ఈ విషయాన్ని ధృవీకరించారు. దీంతో భారతీయ సంగీత ప్రపంచంలో ఒక శకం ముగిసింది. తన అద్భుతమైన స్వరంతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్న గాన కోకిల జానకి మరణంపై పలువురు సినీ, క్రీడా, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు.

**ఎస్. జానకి బ్యాగ్రౌండ్:**
తన మధురమైన గాత్రంతో ఆరు దశాబ్దాల పాటు కోట్ల మంది శ్రోతలను మైమరపించిన గానకోకిల, దక్షిణ భారత నైటింగేల్ ఎస్. జానకి 1938, ఏప్రిల్ 23న ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లా పల్లపట్లలో జన్మించారు. ఏ విధమైన శాస్త్రీయ సంగీతం నేర్చుకోకుండానే తన అద్భుత స్వరంతో ఆరు దశాబ్ధాల పాటు సంగీత పరిశ్రమను ఏలారు. 1957లో తమిళ చిత్రం ద్వారా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆమె.. తెలుగు, కన్నడ, తమిళం, మలయాళం, హిందీతో పాటు దాదాపు 17 భాషల్లో 48 వేలకు పైగా పాటలు పాడి సరికొత్త రికార్డు సృష్టించారు.



## కాంగ్రెస్ నేతలపై కేటీఆర్
## ఘాటు వ్యాఖ్యలు

- ‘ఎక్స్’ వేదికగా ఘాటు వ్యాఖ్యలు.
- రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్.
- కాంగ్రెస్‌కు రక్తదాహం అంటగట్టిన కేటీఆర్.
- రైతుల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు.
- తెలంగాణ ఉద్యమాన్ని గుర్తుచేశారు.
- రైతుల పక్షాన నిలుస్తామని వ్యాఖ్య.
- కాంగ్రెస్ తీరుపై మండిపాటు.

**హైదరాబాద్:**
కాంగ్రెస్ నేతలను ఉద్దేశిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ‘ఎక్స్’లో ఆయన పోస్ట్ చేశారు. “60 ఏళ్లు తెలంగాణ నెత్తురు తాగినా ఆ పార్టీ రక్తదాహం తీరలేదా? ఉద్యమంలో ప్రాణాలు బలితీసుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే. కాంగ్రెస్ రక్కసి కోరలకు తెలంగాణ బిడ్డల నెత్తుటి మరకలు అంటాయి. తెలంగాణ రాష్ట్ర సాధనకు పేగులు తెగేలా కొట్లాడిన వాళ్లం.. ఇప్పుడు రైతుల కోసం ఎంత రక్తమైనా ధారపోసేందుకు సిద్ధం. మా రక్తం ఎంత కావాలంటే అంత పంపిస్తాం.. మీ రక్తదాహం తీర్చుకోండి. కానీ.. రైతులకు మాత్రం నీళ్లివ్వండి.” అని కేటీఆర్ పేర్కొన్నారు.



## పోలీసుల అదుపులో షాబాద్ ఘటన నిందితుడు?

**హైదరాబాద్:**
షాబాద్ హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్‌ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో అదుపులో తీసుకున్నట్లు సమాచారం. చేగూరు నుంచి లిఫ్ట్ అడిగి తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ వరకు వెళ్ళిన రాజ్ కుమార్.. పోలీస్ కానిస్టేబుల్‌తో టిఫిన్ ఎక్కడ దొరుకుతుందని అడిగినట్లు తెలుస్తోంది.

2 లో



## అనంతగిరిలో ట్రెక్కింగ్‌కు వెళ్లి హైదరాబాద్ మహిళ మృతి

**వికారాబాద్:**
ట్రెక్కింగ్‌కు వెళ్లి మహిళ మృతిచెందిన ఘటన వికారాబాద్ జిల్లా అనంతగిరిలో చోటుచేసుకుంది.

## రేవంత్.. ఏది మాట్లాడితే అది చెల్లుతుందా?: హరీష్ ఫైర్



మిగతాది 2లో

- సీఎంపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు.
- రైతులకు నీళ్లు ఇవ్వాలని డిమాండ్.
- సీఎం భాషపై అభ్యంతరం.
- ప్రాజెక్టులపై అవగాహన లేదని ఆరోపణ.
- బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడరన్నారు.
- షాబాద్ ఘటనపై స్పందించాలని డిమాండ్.
- సీఎం అబద్ధాలు మాట్లాడుతున్నారని విమర్శ.
- రైతుల కోసం పోరాటం కొనసాగుతుందన్నారు.

## ‘రియాద్ విమానాన్ని గగనతలంలోనే పేల్చేస్తాం’.. శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు

**శంషాబాద్:**
హైదరాబాద్‌కు టేకాఫ్ అయిన ఓ అంతర్జాతీయ విమాన సర్వీస్‌ను గగనతలంలోనే పేల్చేస్తామని ఈ- మెయిల్ సందేశం వచ్చిన సంఘటన శంషాబాద్ విమానాశ్రయంలో ఆదివారం చోటు చేసుకుంది. ఎయిర్‌పోర్ట్ అధికారుల వివరాల ప్రకారం.. రియాద్ నుంచి ప్రయాణికులతో ఓ విమానం హైదరాబాద్‌కు బయలుదేరింది.



మిగతాది 2లో

## ‘ఇది రేవంత్ రెడ్డి రక్కసి పాలనకు నిదర్శనం’

- సీఎం వ్యాఖ్యలపై దాసోజు ఫైర్.
- రైతుల అవమానమని విమర్శ.
- రేవంత్‌పై తీవ్ర ఆరోపణలు.
- కాళేశ్వరం నీళ్లు విడుదల చేయాలన్న డిమాండ్.
- రైతుల ఆగ్రహం తప్పదని హెచ్చరిక.
- ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ అన్న దాసోజు.
- రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం.
- ప్రజలే తగిన తీర్పు ఇస్తారని వ్యాఖ్య.



**హైదరాబాద్:**
తమ రక్తాన్ని చెమటగా చిందించి, రేయింబవళ్లు కష్టపడి దేశానికి అన్నం పండించే అన్నదాతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాక్షసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో సాగునీరు లేక పంటలు ఎండిపోతుంటే రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారని, కనీసం నీళ్లివ్వడం చేతకాని రేవంత్ రెడ్డి.. ‘మీ ఒంటి రక్తాన్ని చల్లి పంటలు పండించుకోండి’ అనే రేంజ్‌లో మాట్లాడటం దుర్మార్గమన్నారు.
ఈ తరహా వ్యాఖ్యలు తెలంగాణలో మరో రైతుల రక్త చరిత్రకు నాంది పలుకుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏనాడూ, ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా అన్నం పెట్టే రైతుపై ఇంతటి క్రూరమైన, హేయమైన, అరాచకమైన భాషను వాడలేదని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి మాట్లాడాల్సిన భాష ఇదేనా అని ప్రశ్నించారు.

2లో..

## కాళేశ్వరం పునరుద్ధరణలో కాంగ్రెస్ విఫలం..

- సీఎం రేవంత్‌కు బహిరంగ లేఖ.
- NDSA సిఫారసులు అమలు కాలేదని ఆరోపణ.
- రైతులకు భారీ నష్టం జరిగిందని వ్యాఖ్య.
- విజిలెన్స్ నివేదిక విడుదల చేయాలని డిమాండ్.
- మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై CBI విచారణ కోరారు.
- బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ కాపాడుతోందని ఆరోపణ.
- ఉత్తర తెలంగాణ నీటి అవకాశాలు కోల్పోయిందని వ్యాఖ్య.

2 లో

**హైదరాబాద్:**
కాళేశ్వరం మూడు బ్యారేజీల పునరుద్ధరణలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణ ఆలస్యంతో రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. (ఆదివారం) కాళేశ్వరం ప్రాజెక్టు అంశమై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.



## ‘హరీష సినిమా డైలాగులు బంద్ చేయాలి’
## హరీష్‌పై జగ్గారెడ్డి ఫైర్.

- కాంగ్రెస్ మాట నిలబెడుతుందన్నారు.
- బీఆర్ఎస్ హామీలు నిలబెట్టుకోలేదని విమర్శ.
- కాళేశ్వరంపై సీఎం వ్యాఖ్యలే వాస్తవమన్నారు.
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలని డిమాండ్.
- అప్పుల వడ్డీలే భారమయ్యాయని వ్యాఖ్య.
- కేంద్రంతో సమావేశం పెట్టాలని సూచన.



**హైదరాబాద్:**
కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ధ్వజమెత్తారు. హరీష్‌రావు సినిమా డైలాగులు బంద్ చేయాలంటూ మండిపడ్డారు. ఈరోజు(ఆదివారం, జూలై 12వ తేదీ) గాంధీ భవన్‌లో మాట్లాడిన జగ్గారెడ్డి.. కాంగ్రెస్ పార్టీ మాట మీద నిలబడే పార్టీ అని, బీఆర్ఎస్ తన మాటను నిలబెట్టుకోదంటూ విమర్శించారు.‘ నీకు నచ్చపోతే సైకో లు అవుతారా హరీష్ రావు.. హరీష్ మాట లో పస లేదు. ఉద్యమంలో మీ మాటలు విని జనాలు బలి చేసుకున్నారు. కాళేశ్వరం విషయంలో సీఎం రేవంత్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పిన మాటలు వాస్తవం.
కాళేశ్వరం విషయంలో మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీ లో చర్చకు రావాలి. ఆయనకు కూడా ముట్టింది కాబట్టి ఆయన అలా మాట్లాడుతున్నారు. గతంలో కేసీఆర్‌తో కలిసి పని చేశావు కదా ఈటెల రాజేందర్. డిల్లీ కేంద్ర ఇరిగేషన్ మంత్రితో రాష్ట్ర నేతలకు ఒక సమావేశం ఏర్పాటు చేస్తే సమస్య ఏంటో తెలుస్తుంది కదా. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడమే మాకు సరిపోతుంది’ అని విమర్శించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జూలై 13, 2026

# అనంతగిరిలో ట్రెక్కింగ్‌కు వెళ్లి హైదరాబాద్ మహిళ మృతి

మొదటి పేజీ తరువాయి

కుటుంబసభ్యులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన ప్రియాంక మోల్ (47).. ట్రెక్కింగ్ చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆమెను ఆస్పత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు నిర్ధరించారు. హైదరాబాద్‌కు చెందిన ఆమె ఓ ప్రైవేట్ స్కూల్లో టీచర్‌గా పనిచేస్తున్నారు.

స్థానికులు, మృతురాలి కుటుంబసభ్యులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. వారాంతపు సెలవు కావడంతో హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌కు చెందిన ప్రియాంక మోల్, మరో ముగ్గురు కుటుంబసభ్యులు విహారయాత్ర కోసం ఆదివారం ఉదయం అనంతగిరి అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. తొలుత నందిఘాట్ పరిసరాల్లో తిరిగారు. అనంతరం ట్రెక్కింగ్ చేస్తూ వ్యూపాయింట్ దగ్గరకి వెళ్లి అనంతగిరి అటవీ ప్రాంతాన్ని తిలకించారు. ఈ క్రమంలో ప్రియాంక మోల్ తీవ్ర అస్వస్థతకు గురై కుప్పకూలిపోయారు. ఆందోళనకు గురైన కుటుంబసభ్యులు వెంటనే ఆమెను నాలుగు కి.మీ దూరంలో ఉన్న వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు.. ప్రియాంక గుండెపోటుతో మృతిచెందినట్లు తెలిపారు. అప్పటి వరకు తమతో సరదాగా గడిపిన ప్రియాంక మోల్ విగతజీవిగా పడి ఉండటాన్ని చూసి కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. మృతదేహాన్ని హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని స్థానిక పోలీసులు తెలిపారు.

# 'ఇది రేవంత్ రెడ్డి రక్కసి పాలనకు నిదర్శనం'

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీస్తూ డాక్టర్ శ్రవణ్ దాసోజు తీవ్రమైన ప్రశ్నలు సంధించారు..

1. నువ్వు అసలు ముఖ్యమంత్రివా? లేక రక్త దాహం మరిగిన మృగానివా? రైతు కష్టాన్ని గౌరవించడం చేతకాని రేవంత్ రెడ్డి.. నువ్వు కూర్చున్నది ప్రజాస్వామ్యబద్ధమైన ముఖ్యమంత్రి కుర్చీనా లేక రక్తం మరిగిన మృగం అరాచక పీఠమా?
2. పంట పొలాలకు నీళ్లు అడిగితే రక్తం చల్లుకోమంటావా? కనీస మానవత్వం, ఇంగితజ్ఞానం, సభ్యత లేని ఇటువంటి భాష మాట్లాడటానికి నీకు నోరెలా వచ్చింది?

పేద ప్రజల సొమ్మును 'బకాసురుడి' లెక్క దోచుకు తింటూ, అధికారం నెత్తికెక్కి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తికి ఆ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చునే అర్హత ఎంతమాత్రం లేదని, ఆ హక్కు అంతకన్నా లేదని శ్రవణ్ దాసోజు స్పష్టం చేశారు. ఏ రైతు కన్నీరు పెడితే దేశంలో సామ్రాజ్యాలు కూలిపోయాయో, అదే విధంగా రేవంత్ రెడ్డి దోపిడీ సామ్రాజ్యం కూడా కొట్టుకుపోవడం ఖాయమని హెచ్చరించారు.

తెలంగాణ ప్రజలు నీళ్ల కష్టాలను శాశ్వతంగా తొలగించుకునేందుకు, స్వయంపాలనలో సగర్వంగా బతికేందుకే కదా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నదని ఆయన గుర్తు చేశారు. "మన కళ్ల ముందే కాళేశ్వరం ప్రాజెక్టు నీళ్లు ఉన్నా.. వాటి పంపులు ఆన్ చేయకుండా సాగుభూములను కావాలనే ఎండబెడుతున్నారు. రైతులను రక్తం చుక్కలు చిందించమంటూ వెటకారాలు మాట్లాడుతున్నారు. రాసి పెట్టుకో రేవంత్ రెడ్డి.. ఏ రైతు కన్నీరైతే నీకు వెటకారంగా అనిపిస్తోందో, అదే రైతు ఆగ్రహావేశాల ఉప్పెనలో నీ ఈఎంఐ S కుర్చీ కాలి బూడిదవడం ఖాయం!" అని హెచ్చరించారు.

రైతు ఆగ్రహానికి బలైన ఏ పాలకుడూ చరిత్రలో బతికి బట్టకట్టలేదని డాక్టర్ శ్రవణ్ దాసోజు స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి అహంకారం తలకెక్కి అన్నదాతలను అవమానిస్తే తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోబోదన్నారు. కరువు ఛాయలతో రాష్ట్రంలో రైతాంగం తల్లడిల్లుతుంటే.. నీళ్లపై కక్షా రాజకీయం చేస్తూ, రక్తం గురించి మాట్లాడే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ రాక్షసత్వానికి, క్రూరమైన భాషకు తెలంగాణ రైతాంగం త్వరలోనే తిరగబడి తగిన గుణపాఠం చెబుతుందని, ప్రజల కోర్టులో ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు.

# కాళేశ్వరం పునరుద్ధరణలో కాంగ్రెస్ విఫలం..

మొదటి పేజీ తరువాయి

NDSA సిఫారసులను సకాలంలో అమలు చేయకపోవడం ప్రభుత్వ వైఫల్యం చెందిందని 2024, 2025, 2026లో మూడు పూర్తి వర్కింగ్ సీజన్లు ఉన్నా పునరుద్ధరణ పనులు పూర్తి చేయలేదన్నారు.

రాంచందర్ రావు లేఖలో "200 టీఎంసీల గోదావరి నీటిని వినియోగించుకునే అవకాశాన్ని ప్రభుత్వం కోల్పోయింది. NDSA ఇప్పటికే సమగ్ర పరీక్షలు, సాంకేతిక పరిశీలనలు, పునరుద్ధరణ చర్యలు సూచించినా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన కమిటీ కేవలం సాంకేతిక మార్గదర్శకత్వానికేనని, అమలు బాధ్యత మాత్రం రాష్ట్ర ప్రభుత్వానిదే చీణూూ కమిటీపై బాధ్యత నెట్టడం ద్వారా సీఎం తన బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారుఅన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు తక్కువ నష్టం జరిగిందని, వాటిని ముందే పునరుద్ధరిస్తే ఉత్తర తెలంగాణకు నీరు అందేది. 20--25 లక్షల ఎకరాలకు సాగునీరు, హైదరాబాద్‌తో పాటు ఉత్తర తెలంగాణకు తాగునీరు అందించే అవకాశం కోల్పోయింది." అన్నారు.

విజిలెన్స్ కమిటీ నివేదికను వెంటనే బహిర్గతం చేయాలని, విజిలెన్స్ నివేదికలో సూచించిన వారిపై పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోలేదని విమర్శించారు. జస్టిస్ పి.సి. ఘోష్ కమిషన్ నివేదిక విషయంలో ప్రభుత్వం హైకోర్టులో సమర్థంగా వాదించలేదు. బీఆర్ఎస్ పెద్దలను కాపాడేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదు. CBI విచారణకు కేవలం మూడు బ్యారేజీల అంశానికే పరిమితమైన టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఇచ్చారన్నారు. రూ. 1.30 లక్షల కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తంపై విచారణకు ఎందుకు వెనుకాడుతున్నారని.. పంప్ హౌస్‌లు, కాల్వలు, టన్నెల్లు, రిజర్వాయర్లు సహా మొత్తం ప్రాజెక్టుపై CBI విచారణ జరగాలని రాంచందర్ రావు లేఖలో పేర్కొన్నారు.

# పోలీసుల అదుపులో షాబాద్ ఘటన నిందితుడు?

మొదటి పేజీ తరువాయి

రాజ్ కుమార్‌పై కానిస్టేబుల్‌కు అనుమానం రాగానే పారిపోయేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. పోలీసులు వెంబడించి పట్టుకున్నట్లు సమాచారం.

అయితే, రాజ్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నట్లు జరుగుతున్న ప్రచారంపై చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతం మాట్లాడుతూ.. ఆరుగురు హత్య కేసులో దర్యాప్తు వేగవంతం చేశామని.. నిందితుడు కోసం మొత్తం తొమ్మిది బృందాలతో గాలిస్తున్నామన్నారు. చేగూరు రైల్వే ట్రాక్ దాటి అడవి ప్రాంతంలో రాజ్ కుమార్ వెళ్లినట్లు సమాచారం. రాజ్ కుమార్ తన మొబైల్ ఫోన్ శుక్రవారం రాత్రి 11:47 స్విచ్ ఆఫ్ చేసినట్లు గుర్తించారు. సోషల్ మీడియాలో వస్తున్న వదంతులు నమ్మొద్దని రాజ్ కుమార్ కోసం రైల్వే పోలీస్, ట్రాకింగ్, హ్యూమన్ ఇన్వెస్టిగేషన్, టెక్నికల్ బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడైన రాజ్‌కుమార్ వరుసబెట్టి ఆరుగుర్ని అతి కిరాతకంగా హత్య చేశాడు. తనపై ఫిర్యాదు చేసిన బాలిక, ఆమె తల్లి, నానమ్మను మట్టుబెట్టిన ఈ రాక్షసుడు, వారికి మద్దతుగా నిలిచిందనే కోపంతో కట్టుకున్న భార్యను, అభం శుభం తెలియని ఇద్దరు కొడుకుల్నీ కడతేర్చాడు. శుక్రవారం అర్ధరాత్రి ఈ హత్యాకాండ చోటు చేసుకోగా, శనివారం ఉదయం ఈ ఘోరం సంచలనం సృష్టించింది.

# రేవంత్.. ఏది మాట్లాడితే అది చెల్లుతుందా?: హరీష్ ఫైర్

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నోట బూతులు, అబద్ధాల ప్రవాహం పారుతోందని మాజీ మంత్రి హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మాటలు సైకోలా ఉన్నాయి ముఖ్యమంత్రి లా లేవు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పంట పొలాల్లో మా రక్తం పారిస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడు. హిట్లర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పడుతుందని మండిపడ్డారు.

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శాపనార్థాలు రైతులకు అవసరం లేదు. ముఖ్యమంత్రి భాష చూస్తే అబద్ధాలు, శాడిజం, బూతులు కనిపిస్తున్నాయి. కన్నెపల్లి పంపులను ఆన్ చేయమంటే మా రక్తం కావాలనుంటున్నాడు. మా గొంతు నొక్కుతున్నాడు. రైతులకు నీళ్లు ఇవ్వడానికి రక్తం కావాలంటే ఇస్తాం. మీ తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరు. జైలు పంపుతామంటే ఏ ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త భయపడడు. మాకు కేసులు, అరెస్టులు కొత్త కాదు. రైతుల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధం. ప్రతి పక్షాలపై ఉన్న దృష్టి పంట పొలాలకి నీళ్లు ఇవ్వడంపై లేదు.

కన్నెపల్లిపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రిని చూస్తే జాలేస్తుంది. విషయం లేకపోవడం వల్లే ఇలా బూతులు మాట్లాడుతున్నారు. అబద్ధాలు, బూతుల విషయంలో మేము రేవంత్‌లో పోటీ పడలేం. ముఖ్యమంత్రికి ప్రాజెక్టులపై కనీస విషయ పరిజ్ఞానం లేదు. సీఎం రేవంత్ మాటలు చూస్తే ఓ శాడిస్ట్ మాట్లాడుతున్నాడా? అనిపిస్తోంది. మాట్లాడితే రిటైర్డ్ ఇంజనీర్లను జైలులో పెడతా అని బెదిరిస్తావ్. రిటైర్డు ఇంజనీర్లు కూడా నీళ్లు ఎత్తిపోయవచ్చనే చెబుతున్నారు. రైతులను, ప్రజలను కాపాడాలన్న తపన ముఖ్యమంత్రికి ఉండాలి. సీఎం రేవంత్ ఒక్కటైనా నిజం మాట్లాడుతున్నాడా?.

రేవంత్ రెడ్డిలో సైకో కనిపిస్తున్నాడు. నిన్న ముఖ్యమంత్రిలా ఆయన మాట్లాడలేదు. రేవంత్ పచ్చి అబద్ధాలు మాట్లాడతున్నారు. ఆయనలో ఫ్రస్ట్రేషన్ కనిపిస్తోంది. ముఖ్యమంత్రిగా ఏది మాట్లాడితే అది చెల్లుతుందా?. ఓటమి తప్పదు అనే భయంతో ఇలా బూతు భాష మాట్లాడుతున్నావ్. షాబాద్ ఘటనపై ముఖ్యమంత్రి ఇప్పటి వరకు స్పందించలేదు. షాబాద్‌లో ఘటన జరిగితే రాష్ట్ర పోలీస్ బాస్ గోల్ఫ్ ఆడుతున్నాడు. ముఖ్యమంత్రి అలానే ఉన్నాడు.. ఆయన నియమించుకున్న పోలీస్ అధికారులు అలానే ఉన్నారు. షాబాద్ ఘటన నిందితులకు, సీఎం రేవంత్‌కు మధ్య తేడాఈ లేదు. హిట్లర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పడుతుంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**– ఈనెల 21న మరో సారి సమావేశం**
**– ఏపి జేఏసీ అమరావతి ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశం**
**– రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారధి,అనగాని సత్యప్రసాద్ వెల్లడి**

రాష్ట్రంలోని ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం పూర్తి సానుకూలంగా ఉందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు,గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి,రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ లు స్పష్టం చేశారు.ఎపి సచివాలయంలో ఎపి జెఎసి అమరావతి ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో శనివారం ఇరువురు మంత్రుల నేతృత్వంలో సమావేశమై ఉద్యోగులకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రాధమికంగా చర్చించారు.ఈసమావేశం అనంతరం మంత్రులు ఇరువురు మీడియాతో మాట్లాడగా ముందుగా మంత్రి పార్థసారధి మాట్లాడుతూ ఈసమావేశంలో రాష్ట్ర ఆర్ధిమంత్రి వర్యులు పయ్యావుల కేశవ్ హాజరు కావాల్సి ఉండగా ముందస్తు కార్యక్రమాలు మూలంగా ఆయన రాలేకపోయారని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకుండా సమస్యలను ప్రక్కన పెట్టడంతో ఈసమస్య వచ్చిందని పేర్కొన్నారు.ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మొత్తం 23 డిమాండ్లను ఇవ్వడం జరిగిందని వాటన్నిటినీ మంత్రులు ఇరువురం క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని ఉద్యోగుల సమస్యల పట్ల ముఖ్యమంత్రి వర్యులు పూర్తి సానుకూలంగా ఉన్నారని అయితే రాష్ట్ర ఆర్ధిక పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని అన్ని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తగిన ప్రయత్నం చేస్తుందని స్పష్టం చేశారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు ఈనెల 21వ తేదీన మరోసారి సచివాలయంలో అన్ని ఉద్యోగ సంఘాలతో సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రులు ఇరువురూ ప్రకటించారు.ఈలోగా రాష్ట్ర ఆర్ధికమంత్రి వర్యులతో కూడా ఉద్యోగ సంఘాల సమస్యలపై మరొక సారి చర్చిస్తామని వారి పేర్కొన్నారు.కావున ఉద్యోగులు వారి ఆందోళన కార్యక్రమాల కార్యాచరణను వాయిదా వేసుకోవాలని మంత్రులిరువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు సూచించారు. రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో నిర్వహించిన సమావేశం పూర్తి సహృద్భావ వాతావరణంలో జరిగిందని ఉద్యోగుల సమస్యల పరిష్కరానికి ముఖ్యమంత్రి వర్యులు పూర్తి సానుకూలంగా ఉన్నారని పునరుద్ఘాటించారు.గత ప్రభుత్వం చేసిన నిర్వాకంతోనే నేడు ఉద్యోగులకు ఈపరిస్థితి వచ్చిందని ఉద్యోగ సంఘాలు ఇచ్చిన 23 డిమాండ్లను పరిశీలించామని వాటన్నిటినీ ఏవిధంగా పరిష్కరించాలనే దానిపై ఈనెల 21న మరో సారి సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.దానికంటే ముందు రాష్ట్ర ఆర్ధిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్ తో చర్చిస్తామని అన్నారు.అవసరమైతే 21వ తేదీ కంటే ముందుగానే ఈ సమావేశాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారే.

అంతకు ముందు జరిగిన సమావేశంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు,ఉద్యోగుల సంక్షేమం,సేవా సంబంధిత అంశాలు పెండింగ్‌లో ఉన్న డిమాండ్లపై అమరావతి జెఏసి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మంత్రుల బృందంతో విస్తృతంగా చర్చించారు.ఉద్యోగ సంఘాల నేతలు ప్రస్తావించిన ప్రతి అంశాన్ని మంత్రివర్యులు శ్రద్ధగా ఆలకించి వాటిని సానుకూల దృక్పథంతో పరిశీలించి ముఖ్యమంత్రి వర్యుల దృష్టికి తీసుకువెళ్ళి సానుకూలంగా పరిష్కారం అయ్యేలా చూస్తామని చెప్పారు.ప్రభుత్వం ఉద్యోగుల మధ్య పరస్పర సహకారం, సమన్వయం మరింత బలోపేతం అయ్యేలా నిరంతరం చర్చలు కొనసాగిస్తామని,ఉద్యోగుల సంక్షేమం మరియు సమర్ధవంతమైన పరిపాలన ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని మంత్రివర్యులు స్పష్టం చేశారు.

ఈసమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు,అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపెర్రాజు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు, కోశాధికారి ఏపీ మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మసర్తి నాగేశ్వరరావు, స్టేట్ కో-చైర్మన్లు పి.ఎస్.ఎస్.ఎన్.పి.శాస్త్రి,స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు లాంగ్వేజ్ పండిట్స్ అసోసియేషన్ జి.శివానందరెడ్డి, క్లాస్ తిల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. మల్లేశ్వరరావు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంసాని శ్రీనివాసరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ బి.కిషోర్ కుమార్, ప్రచార కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస రావు,ఉమెన్ కమిటీ రాష్ట్ర చైర్‌పర్సన్ శ్రీమతి పారే లక్ష్మి,రాష్ట్ర సెక్రెటరీ జనరల్ శ్రీమతి పొన్నూరు విజయలక్ష్మి,ఉద్యమ కమిటీ నాలుగు జోన్ల చైర్మన్లు సత్తి నాగేశ్వరరెడ్డి, బత్తిన రామకృష్ణ, సి.హెచ్.సురేష్‌బాబు, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటరాజేష్,రాష్ట్ర ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అధ్యక్షుడు సంపత్,స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేల్పుల ఆర్లయ్య,ఉమెన్ కమిటీ రాష్ట్ర అసోసియట్ ఛైర్పర్సన్ సైకం శివకుమార్ రెడ్డి, కోశాధికారి వి.ఎస్.సాయి లక్ష్మీ,కాపిటల్ యూనిట్ చైర్మన్ పి.రవి ప్రసాద్, ఉమెన్ కమిటీ ఛైర్పర్సన్ ఎన్.సీతా మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఘజియాబాద్‌లో అమానుష ఘటన

**– ఏడేళ్ల చిన్నారిపై హత్యాచారం**
**– నిర్మాణంలో ఉన్న భవనంలో శవం లభ్యం**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో అమానుష ఘటన చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ షాపింగ్ మాల్ బేస్‌మెంట్‌లో ఏడేళ్ల చిన్నారి మృతదేహం తీవ్ర కలకలం రేపింది. పోస్టుమార్టం నివేదికలో బాలికపై హత్యాచారం జరిగినట్లు నిర్ధారణ కావడంతో స్థానికుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్ ప్రాంతంలోని నంద్‌గ్రామ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బాధిత చిన్నారి తల్లిదండ్రులు అదే నిర్మాణ స్థలంలో కూలీలుగా పనిచేస్తూ అక్కడే ఓ గుడిసెలో నివసిస్తున్నారు. చిన్నారి శుక్రవారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయింది. కుటుంబ సభ్యులు రాత్రంతా గాలించినప్పటికీ ఆచూకీ లభించలేదు. శనివారం తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న ఆ మాల్ బేస్‌మెంట్‌లో చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా రోదించారు. మృతదేహంపై తీవ్రగాయాలు ఉండటం, పలు ఎముకలు విరిగిన ఆనవాళ్లు కనిపించడంతో వెంటనే నంద్‌గ్రామ్ పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని బాలిక మృతదేహాన్ని పోలీసులు పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం చిన్నారి మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. చిన్నారిని మాల్ మూడో అంతస్తు నుంచి కిందకు తోసేసి ఉండొచ్చని ప్రాథమిక విచారణలో భాగంగా అనుమానిస్తున్నారు. అయితే ఘటన ఎలా జరిగిందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. మరోవైపు ఫోరెన్సిక్ బృందం రంగంలోకి దిగి ఆధారాలు సేకరిస్తోంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు అత్యాచారం, హత్య, అపహరణ, పోక్సో చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఇప్పటివరకు నలుగురు నుంచి ఐదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలం పరిసరాల్లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలిస్తూ నిందితుల కదలికలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. కాగా, చిన్నారి మృతదేహం లభించిన వార్తతో స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణ స్థలంలో విధులు నిర్వహిస్తున్న ఓ భద్రతా సిబ్బందిపై దాడికి ప్రయత్నించగా.. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అదనపు పోలీసు బలగాలు మోహరించారు. ప్రస్తుతం ఫోరెన్సిక్ ఆధారాలు, సీసీటీవీ దృశ్యాలు, అనుమానితుల విచారణ ఆధారంగా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు..

# 'రియాద్ విమానాన్ని గగనతలంలోనే పేల్చేస్తాం'..

మొదటి పేజీ తరువాయి

గగనతలంలో ప్రయాణిస్తున్న ఆ విమానంలో బాంబులు ఉన్నాయని.. శంషాబాద్‌కు చేరుకోగానే పేల్చేస్తామని ఎయిర్‌పోర్ట్ కస్టమర్ సపోర్ట్‌కు గుర్తు తెలియని వ్యక్తి మెయిల్ పంపించాడు. రియాద్ విమానం శంషాబాద్‌లో ల్యాండింగ్ కాగానే భద్రతా సిబ్బంది తనిఖీలు చేశారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. జీహెచ్ఐఏఎల్ అధికారుల ఫిర్యాదు మేరకు ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇక సెలవు.. అధికారిక లాంఛనాలతో ముగిసిన లెజెండరీ సింగర్ జానకి అంత్యక్రియలు

మొదటి పేజీ తరువాయి

తన అద్భుతమైన స్వరంతో 4 జాతీయ అవార్డులు, 32 వేర్వేరు రాష్ట్ర ప్రభుత్వాల అవార్డులు సాధించారు. చిన్న పిల్లల గొంతు నుంచి పండు ముసలి వారి వరకు.. ఎలాంటి పాత్రకైనా తన గొంతుతో ప్రాణం పోయడం ఆమె స్పెషాలిటీ. జానకి భౌతికంగా మన మధ్య లేకపోయినా... ఆమె పాడిన వేలాది పాటలు, ఆ మధుర స్వరం సంగీత ప్రియుల గుండెల్లో ఎప్పటికీ సజీవంగానే ఉంటాయి.

# సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మున్సిపల్ ఎన్నికలు

సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో మున్సిపల్ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ ఎన్నికలు జరపడానికి సీఎం చంద్రబాబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని తెలిపారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలోని నర్సాపురంలో మంత్రి నారాయణ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మంత్రి నారాయణ వెంట ఎమ్మెల్యే నాయకర్, ప్రజాప్రతినిధులు,అధికారులు ఉన్నారు. అనంతరం నర్సాపురం మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తామని వ్యాఖ్యానించారు. గోదావరి పుష్కరాలకు సుమారుగా 10 కోట్ల మంది భక్తులు వస్తారని ప్రభుత్వం అంచనా వేసిందని తెలిపారు. గత పుష్కరాలకు నాలుగు కోట్ల మంది భక్తులు వచ్చారని పేర్కొన్నారు.

# పరిశోధనలు,ఆవిష్కరణలు, స్టార్టప్‌లపై దృష్టి యువతకు గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపు

## – గురజాడ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో పట్టాలు పంపిణీ

యువత పరిశోధనలు, ఆవిష్కరణలు స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఏయూ కన్వెన్షన్ హాల్లో జేఎన్టీయూ గురజాడ విశ్విద్యాలయం ప్రథమ స్నాతకోత్సవం జరిగింది. 2023, 2024, 2025 విద్యా సంవత్సరాలకు చెందిన ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు, ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు, ఎండోమెంట్ అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ గవర్నర్ నజీర్, వీసీ వీవీ.సుబ్బారావు, నిర్మాణ్ ఆర్గనైజేషన్ సీఈఓ మయూర్ పట్నాల, వివిధ యూనివర్శిటీల వీసీలు, రిజిస్ట్రార్లు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. విద్యార్థులు కేవలం డిగ్రీలకే పరిమితం కాకూడదని గవర్నర్ వ్యాఖ్యానించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉపాధి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని దిశానిర్దేశర చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటాసైన్స్, రోబోటిక్స్ వంటి సాంకేతికతను సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని మార్గనిర్దేశర చేశారు. విద్యార్థులను ప్రపంచస్థాయి పౌరులుగా తీర్చిదిద్దడంలో అధ్యాపకులు, విద్యాసంస్థలదే కీలక పాత్ర అని తెలిపారు. జేఎన్టీయూ జేవీ క్యాంపస్‌లో ఉన్నత విద్యా ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. క్యాంపస్‌లో జల సంరక్షణ పటిష్ఠంగా అమలు చేస్తున్నారని గవర్నర్ కొనియాడారు. సింగిల్ యూజ్ ఎ÷–లాస్టిక్‌ను నిషేధించడం, క్యాంపస్ అంతటా ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా యూనివర్శిటీని 'నెట్ జీరో క్యాంపస్'గా మార్చేందుకు కృషి చేస్తున్నారని కితాబు ఇచ్చారు. సమ్మర్ ఇంటర్న్‌గా సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులు హాస్టల్ బిల్డింగ్‌ల రిపేర్లు, రినోవేషన్ పనులను స్వయంగా పూర్తి చేయడం గొప్ప విషయమని ప్రశంసించారు. జాతీయ విద్యా విధానం 2020 ద్వారా సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలతో కూడిన విద్య అందుతుందని గవర్నర్ నజీర్ పేర్కొన్నారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
సోమవారం జూలై 13, 2026

# బాధిత కుటుంబాలను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర నేత పెరుమాండ్ల వెంకటేశ్వర్లు

- ఘనంగా నివాళులర్పించిన బిజెపి రాష్ట్ర నేత వెంకన్న
- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భరోసా కల్పించిన వెంకన్న



కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 12
స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం పరిధిలోని జఫర్‌గడ్ మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త తరాల శోభన్ తండ్రి దశదినకర్మ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మృతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, పార్టీ తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, బీజేపీ కుటుంబం ఎల్లప్పుడూ వారి వెంటే నిలుస్తుందని భరోసా వ్యక్తం చేశారు. అదే విధంగా, నియోజకవర్గ పరిధిలోని మరో రెండు గ్రామాల్లో నిర్వహించిన పరామర్శ కార్యక్రమాల్లోనూ వెంకన్న పాల్గొని, బాధిత కుటుంబాలను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రజలకు అండగా నిలవడం పార్టీ కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. వెంకన్న వెంట జిల్లా నాయకులు, మండల పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్ అనుసంధాన మార్గంలో ప్రత్యేక డ్రైవ్

కరపత్రం ప్రతినిధి వరంగల్, జూలై 12



ఔటర్ రింగ్ రోడ్ నుంచి వరంగల్ నగరానికి నేరుగా అనుసంధానమయ్యే వడ్డేపల్లి చర్చి అంబేద్కర్ సర్కిల్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ సౌలభ్యం కోసం కాజీపేట ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. అదనపు డీసీపీ(ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్)రాయల ప్రభాకర్ ఆదేశాల మేరకు,గత రెండు రోజులుగా ట్రాఫిక్ ఏసీపీ టి. సత్యనారాయణ, కాజీపేట ట్రాఫిక్ సీఐ పిట్టల వెంకన్న ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు, డీఆర్ఎఫ్ సిబ్బంది కలిసి రహదారికి ఇరువైపులా ట్రాఫిక్‌కు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. అదేవిధంగా,వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న షాపుల నేమ్‌బోర్డులు, సైన్‌బోర్డులను తొలగించి రహదారిని ట్రాఫిక్‌కు అనుకూలంగా తీర్చిదిద్దారు.ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ పోలీసులు వ్యాపారులు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ,రానున్న రోజుల్లో వడ్డేపల్లి చర్చి రహదారిని 100 అడుగుల వెడల్పుతో విస్తరించనున్న నేపథ్యంలో రహదారిపై ఎలాంటి ఆక్రమణలు, నేమ్‌బోర్డులు లేదా సైన్‌బోర్డులు ఏర్పాటు చేయవద్దని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి: కలెక్టర్ డా.సత్య శారద

కరపత్రం ప్రతినిధి వరంగల్,జూలై 12



జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ;(ఎస్ఐఆర్)కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు చర్యలను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సూచించారు.బీఎల్‌వోలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, ధృవీకరణ,డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 7,76,953 మంది ఓటర్లకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ దాదాపు శాతం పూర్తైందని తెలిపారు. ఇప్పటివరకు 2,99,149 ఫారాలు,అంటే 38.50 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని,మిగిలిన ఫారాలను కూడా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.నర్సంపేట నియోజకవర్గంలో 54.23 శాతం,వరంగల్ తూర్పులో 26.25 శాతం, వర్ధన్నపేటలో 36.37 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు వెల్లడించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా సాగేలా వివిధ మండలాల ప్రత్యేక అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. ప్రజలు కూడా ఎస్ఐఆర్ కార్యక్రమానికి సహకరించాలని,బీఎల్‌వోలు ఇంటికి వచ్చినప్పుడు అవసరమైన వివరాలు, పత్రాలు అందజేసి ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో సమర్పించాలని కలెక్టర్ కోరారు.ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా,నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ఫారాలపై అవగాహన కల్పించిన ఆవాజ్ కమిటీ

కరపత్రం ప్రతినిధి హనుమకొండ,జూలై 12



14వ డివిజన్ సుందర్‌నగర్‌లో ఆదివారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ(ఎస్ఐఆర్)కార్యక్రమంలో భాగంగా ఆవాజ్ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ఫారాల నింపుదలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బీఎల్‌వో హనుమకొండ విజయ,ఆవాజ్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ రహీం ఖాన్,సభ్యులు మహమ్మద్ ఇబ్రహీం,మహమ్మద్ ఇమ్రాన్ తదితరులు ఇంటింటికీ వెళ్లి ఫారాల నింపుదలపై ప్రజలకు సూచనలు అందించారు.ఈ సందర్భంగా మహమ్మద్ రహీం ఖాన్ మాట్లాడుతూ,ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ఫారాలను పూర్తి అవగాహనతో సక్రమంగా నింపి సంబంధిత బీఎల్‌వోలకు గడువులోపు సమర్పించాలని కోరారు.సరైన విధంగా ఫారాలు సమర్పించిన వారి పేర్లు మాత్రమే తుది ఓటరు జాబితాలో నమోదు అయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు.ఇంకా ఫారాలు నింపని వారు బీఎల్‌వోలు లేదా ఆవాజ్ కమిటీ సభ్యుల సహాయంతో వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో సీ శాఖ కార్యదర్శి వంగరి రవీందర్ కూడా పాల్గొన్నారు.

# బీసీల హక్కుల కోసం సమైక్య ఉద్యమం అవసరం

- 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ప్రభుత్వాలను నిలదీసిన నేతలు
- వరంగల్ మండల నూతన కమిటీ ఎన్నిక
- ప్రొఫెసర్ మంద సారంగపాణి





కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 12
పాలకవర్గ పార్టీల ఉచితాల రాజకీయాలకు మోసపోకుండా బీసీలు తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు రావాలని కాకతీయ విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ మంద సారంగపాణి పిలుపునిచ్చారు. కేఎల్ మహేంద్రనగర్‌లో పరికిరాల రమేష్ అధ్యక్షతన నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి వరంగల్ మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు విద్య, ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అన్యాయానికి గురవుతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చే హామీలను పాలకపక్షాలు అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. బీసీలు చెల్లించే పన్నులతో ప్రభుత్వాలు నడుస్తున్నప్పటికీ, వారి సంక్షేమానికి తగిన నిధులు కేటాయించడం లేదని పేర్కొన్నారు. సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల హామీ అమలులో ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. బీసీల హక్కుల సాధన కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ.. ఆగస్టు 23, 24 తేదీల్లో నర్సంపేటలో జిల్లా మహాసభ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి బీసీ ఆర్థికంగా, సంఘటితంగా సహకరించాలని పిలుపునిచ్చారు.
సభ ప్రారంభంలో బీసీ హక్కుల సాధన సమితి జెండాను ఆవిష్కరించారు. ప్రముఖ గాయని ఎస్. జానకి, ఇటీవల అత్యాచార ఘటనలో మృతిచెందిన బాలికకు నివాళులర్పిస్తూ రెండు నిమిషాల మౌనం పాటించారు. అనంతరం వరంగల్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పరికిరాల రమేష్, ప్రధాన కార్యదర్శిగా చెలుకల రాజు, కార్యదర్శులుగా కట్కోజు చంద్రశేఖర్, ఎం.డి. షబానా

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల తక్షణ చెల్లింపునకు డిమాండ్

- హనుమకొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- రూ.11,300 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్
- విద్యా రంగ పరిరక్షణకు రాజకీయాలకు అతీతంగా ఏకమవ్వాలని పిలుపు
- ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిక








కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 12
రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలోని హరిత హోటల్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల ప్రతినిధులు పాల్గొన్నారు.
సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సమస్య రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ బకాయిల విడుదల కోసం అవసరమైతే ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం రాజకీయాలకు అతీతంగా అందరూ ఏకతాటిపైకి రావాలని సూచించారు.
ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు రూ.11,300 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని పేర్కొన్నారు. ఇది కేవలం కళాశాలల సమస్య మాత్రమే కాకుండా సామాజిక సమస్యగా మారిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పూర్తిగా విడుదలయ్యే వరకు అన్ని వర్గాలను ఏకం చేసి పోరాటాన్ని కొనసాగిస్తామని, ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు మాట్లాడుతూ.. బకాయిల కారణంగా అనేక విద్యాసంస్థలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు కూడా విద్య హక్కును కాపాడేందుకు సంయుక్త పోరాటాలకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదాద్రి సర్కిల్ ఫేజ్ -1 ఆర్ అండ్ బి హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

- స్టేషన్ ఘనపూర్‌లో రూ.171.82 కోట్లతో ఎనిమిది రహదారులకు మంజూరు



కరపత్రం ప్రతినిధి బ్యూరో, జూలై 12
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం వంగపల్లి వద్ద నిర్వహించిన యాదాద్రి సర్కిల్ ఫేజ్--1 ఆర్అండ్‌బి హ్యామ్ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర రోడ్లు--భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. ఆర్అండ్‌బి శాఖ ఫేజ్--1 హ్యామ్ రోడ్ల పథకంలో భాగంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి రూ.171.82 కోట్ల వ్యయంతో ఎనిమిది రహదారులు మంజూరయ్యాయని తెలిపారు. తొలి దశలో రూ.116.94 కోట్లతో చిన్నపెండ్యాల--తరిగొప్పుల, నెల్లుట్ల--నాంచారిమడూర్, స్టేషన్ ఘనపూర్--వర్ధన్నపేట, రఘునాథపల్లి--కంచనపల్లి రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగినట్లు పేర్కొన్నారు.
నియోజకవర్గానికి భారీ ఎత్తున రహదారి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఏడాదిలోపు ఈ నాలుగు రహదారుల పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఆర్అండ్‌బి అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబెడ్కర్ సెంటర్లో జ్ఞాన మూర్తులకు పూల మాలలు?

- రాజ్యాంగం లేకుంటే మేము మాజిద్ నిర్మించే వాళ్ళం కాదు ముఖ్య అతిథి ఎం డి యూనుస్



కరపత్రం ప్రతినిధి జులై 12,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా.
మల్కాజ్గిరి మున్సిపాల్ కీసర సర్కిల్ దమ్మాయి గూడ డివిజన్ లోని రాజీవ్ గృహ కల్ప కాలనిలోని అంబెద్కర్ సెంటర్ లో అంబెద్కర్ యూవజన సంఘం ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం పూల మాల కార్యక్రమం జరుగుతుంది ఈ 24 వ పూలమాల కార్యక్రమనికి మహమ్మద్ యూనుస్ ఖాదీర్ ముఖ్య అతిది గా హాజరై డాక్టర్,, బి, ఆర్, అంబెద్కర్ మరియు డాక్టర్,, జాగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఈ నాటి సభకు అంబెద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఉల్లి సురేష్ ఈ నాటి సభకు అధ్యక్షత వహించి 24వ జ్ఞాన మాల కార్యక్రమనికి పిలువగానే వచ్చిన యూనిస్ గారికి జై భీంలు చెప్పుతూ డాక్టర్ బి ఆర్ అంబెద్కర్ సంఘం న్ని పునర్నిర్మాణం చేయడం జరిగింది అన్నారు, అంబెద్కర్ ఆలోచన తో బ్రతికే పులిపాక తిరుపతి మాట్లాడుతూ అంబెద్కర్ సంఘం వారు అందరిని కాలుకొని పూల మాల కార్యక్రమన్ని ముందుకు తీసుకుపోతున్నారు అని సంతోషం వ్యక్తం చేశారు, అంబెద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు మంగళపురి వెంకటేష్ మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ జ్ఞాన మాల ముఖ్య అతిధి కి జై భీమ్ లు చెప్పుతూ వారి మధ్యలో ఉన్న మంచి మధురనుభూతులను గుర్తు చేసుకుంటూ అంబెద్కర్ సంఘానికి ఒక హెచ్చరిక చేశారు దయచేసి అందరు పూల మాల కార్యక్రమనికి రండి అని చెప్పుతూ నేను ఈ రోజు ఇంత గొప్పగా ఉన్నాను అంటే కేవలం బాబా సాహెబ్ వల్లనే అని అన్నారు.
24వ జ్ఞాన మాల కార్యక్రమనికి ముఖ్య అతిగా వచ్చిన మహమ్మద్ యూనిస్ ఖాదర్ మాట్లాటడుతూ నన్ను గుర్తించి ఇంత పెద్ద సెంటర్లో ఉన్న మహనీయులు డాక్టర్ బి, ఆర్, అంబెద్కర్ మరియు డాక్టర్, జాగ్జీవన్ రామ్ గార్ల విగ్రహాలకు ప్రతి ఆదివారం జరిగే పూల మాల కార్యక్రమనికి నన్ను ముఖ్య అతిధిగా పిలువడం అంటే అంబెద్కర్ సంఘం వారి ఆలోచన చాలా గొప్పగా ఉన్నది అని తన ఆనందాన్ని వ్యక్తం చేసారు. అంబెద్కర్ సంఘం అధ్యక్షులు ప్రజ డాక్టర్ గోల్లూరి రాజు మాట్లాడుతూ ఎన్ని ఆర్థిక పరమైన ఇబ్బందులు వచ్చిన అంబెద్కర్ సంఘాన్ని ఎలా ముందుకు తీసుకొని పోవాలో నాకు 24వ జ్ఞాన (పూల మాల ) తో అర్థం ఐనది ఎందుకంటే బాబాసాహెబ్ అ రోజుల్లో సాధించిన మనకు ఇచ్చిన హక్కులు
మనం తీసుకోలేక పోతున్నాము, తీసుకుందాం అ చైతన్య రాధనికి నేనే రతసారధి నీ అని అంటు ఈ కార్యక్రమన్ని విజయం చేసిన కె, శ్యామ్ సుందర్,
ఏ కన్నయ్య, గాదె రామకృష్ణ, బి మల్లేశం, మహ్మోద్ ఖాదీర్, డి నాగేశ్వరావు, బయ్యే గౌతమ్, పాడుగుల చంద్రమౌళి (స్వేరో ) రాధాబాయ్, ఈగ రాజు ముది రాజ్,ఈగ శ్వేత, పాడుగుల రూప చంద్రమౌళి, బి మైసయ్య, జి కొమురమ్మ, ఎన్ వెంకటేష్, డి తరుణ్, హరినాద్, మహేష్ మరియు శ్రీనివాస్ లకు చేతులు జోడించి ధన్యవాదములు చెప్పారు.

# శాయంపేటలో నూతన భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభం

- నిర్వాహకుడు బోయిని సమ్మయ్యకు పలువురి శుభాకాంక్షలు



కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, జూలై 12
జమ్మికుంట మండలంలోని శాయంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ పంప్‌ను ఘనంగా ప్రారంభించారు. బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ ఇంధన కేంద్రాన్ని ప్రొఫెసర్ ఖాసీం, ఆర్టీఐ కమిషనర్ భూపాల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్‌రావు శ్రీబ ముఖ్య అతిథులుగా పాల్గొని సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆధునిక సేవా కేంద్రాల ఏర్పాటు వల్ల ప్రజలకు నాణ్యమైన ఇంధన సేవలు సులభంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధికి ఇటువంటి వ్యాపార సంస్థలు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం పెట్రోల్ పంప్ నిర్వాహకుడు బోయిని సమ్మయ్యను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని వ్యాపార రంగాల్లో ఆయన విజయాలను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## అందోల్ మండలంలోని గ్రామాలలోసర్ ప్రక్రియపై తహసిల్దార్ ఆకస్మిక తనిఖీ



**కరపత్రం ప్రతినిధి అందోలు (జులై 12)**
అందోల్ మండలంలోని.వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న సర్ ప్రక్రియను,తహసిల్దార్ మధుకర్ మంగళవారం పర్యవేక్షించారు. మండలంలోని తాలెల్మ గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో జరుగుతున్న సర్ ప్రక్రియను ఆయన సందర్శించి బిఎల్ఓ లు చేస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓటరు జాబితా సవరణలకు సంబంధించిన రికార్డులను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులైన ఓటర్ల పేర్లను వదిలేయకూడదని సూచించారు. అనర్హుల పేర్లను తొలగించే విషయంలో బాధ్యతగా పనిచేయాలని బి ఎల్ ఓ లకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సర్ ప్రక్రియను సమయానికి పూర్తి చేస్తామని, ప్రజలు తమ వివరాలు సరిచూసుకోవాలని కోరారు.

## తాలెల్మ గ్రామంలో సర్ ప్రక్రియలో బిఆర్ఎస్ యువ నాయకుల సేవలు




-నిరక్షరాస్యులకు ఫారం పూర్తి చేయడంలో సహకరిస్తున్న కరుణాకర్,విట్టల్

**కరపత్రం ప్రతినిధి అందోలు (జులై 12)**
అందోలు మండలంలోని తాలెల్మ గ్రామంలో సర్ ప్రక్రియను విజయవంతం చేయడంలో బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన యువ నాయకులు ముందుండి గత మూడు నాలుగు రోజులుగా,సర్ పై అవగాహన కలిగిస్తున్నారు. అలాగే గ్రామంలోని నిరక్షరాస్యులైన ప్రజలకు ఫారాలు పూర్తి చేసి అందిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు కరుణాకర్ మాట్లాడుతూ. ప్రతి అర్హుడు పేరు ఓటరు జాబితాలో ఉండాలన్నదే తమ లక్ష్యం అని ఆయన అన్నారు. ప్రజలు ఎవరు ఈ అవకాశాన్ని వదులుకోవద్దని కోరారు.

## హనుమాన్ నగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



**కరపత్రం ప్రతినిధి కరీంనగర్**
నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ నగరంలోని 1వ డివిజన్ హనుమాన్ నగర్‌లో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయం వద్ద 12.80 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రజల అవసరాలకు అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుద్ధ్య సదుపాయాలు తదితర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు.ప్రజలకు నాణ్యమైన రహదారులు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా, నిర్ణీత గడువులో పూర్తి అయ్యేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల సహకారంతో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి కొనసాగుతుందని మేయర్ అన్నారు.అనంతరం స్థానిక ప్రజలు తమ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ నగర మేయర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో 1వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి భారీ అపర్ణ జితేందర్,26 వ డివిజన్ కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ,ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, డివిజన్ ప్రజలు,

# యూరియా బుకింగ్‌పై రైతుల ఆగ్రహం.. ఫర్టిలైజర్ యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి

మీ సేవలో రూ.10 వసూలు రైతులపై అదనపు భారం..
రైతు వ్యతిరేక నిర్ణయమని తెలంగాణ రైతు సంఘం విమర్శ

**కరపత్రం ప్రతినిధి ఇల్లందకుంట, జూలై 12:**
వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియాను సకాలంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాల్సిన ప్రభుత్వం, ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్‌ను తప్పనిసరి చేసి, మీ సేవ కేంద్రాల్లో బుకింగ్ పేరుతో రైతుల నుంచి అదనంగా రూ.10 వసూలు చేయించడం రైతు వ్యతిరేక చర్య అని తెలంగాణ రైతు సంఘం కరీంనగర్ జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము తీవ్రంగా విమర్శించారు.ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులపై యూరియా బుకింగ్ పేరుతో మరో భారం మోపడం సరికాదన్నారు. యూరియా కొనుగోలు చేయాలంటే ముందుగా మీ సేవ కేంద్రాల్లో బుకింగ్ చేయించుకోవాల్సిన పరిస్థితి కల్పించడం ప్రభుత్వ పరిపాలనా వైఫల్యానికి నిదర్శనమని మండిపడ్డారు.గ్రామీణ ప్రాంత రైతులు మీ సేవ కేంద్రాలకు వెళ్లేందుకు ప్రయాణ ఖర్చు, సమయం వెచ్చించాల్సి వస్తోందని, అదనంగా రూ.10 రుసుము చెల్లించాల్సి రావడం మరింత భారంగా మారిందన్నారు. సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు, గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితులతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సాంకేతికతను రైతులకు సౌకర్యంగా మార్చాల్సింది పోయి, కార్యాలయాల చుట్టూ తిప్పే విధానాలు అమలు చేయడం తగదన్నారు. సహకార సంఘాలు, పీఏసీఎస్‌లు, గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియాను రైతులకు అందించే విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.



**తెలంగాణ రైతు సంఘం ప్రధాన డిమాండ్లు:**

- ఫర్టిలైజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి.
- మీ సేవ కేంద్రాల్లో బుకింగ్‌ను తప్పనిసరి చేయడం, రైతుల నుంచి రుసుము వసూలు చేయడం నిలిపివేయాలి.
- సహకార సంఘాలు, పీఏసీఎస్‌లు, గుర్తింపు పొందిన ఎరువుల విక్రయ కేంద్రాల ద్వారా నేరుగా యూరియాను అందించాలి.
- అన్ని ఎరువుల విక్రయ కేంద్రాల్లో తగినంత యూరియా నిల్వలు ఉంచి కొరత లేకుండా చూడాలి.
- రైతులపై అనవసరమైన ఆన్‌లైన్ నిబంధనలు, అదనపు ఆర్థిక భారాలను వెంటనే తొలగించాలి.

ప్రభుత్వం ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని చెల్పూరి రాము హెచ్చరించారు.

# శాయంపేటలో ఘనంగా భారత్ పెట్రోల్ పంప్ ప్రారంభం

ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ప్రారంభోత్సవం..
గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని హర్షం

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 12:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం శాయంపేట గ్రామంలో బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోల్ పంప్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, గ్రామస్థుల సమక్షంలో వైభవంగా జరిగింది.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ ఖాసీం, ఆర్టీఐ కమిషనర్ భూపాల్, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు హాజరై పెట్రోల్ పంప్‌ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకుడు బోయిని సమ్మయ్యకు శుభాకాంక్షలు తెలియజేసి, వ్యాపారాభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక ఇంధన సేవా కేంద్రాలు ఏర్పాటు కావడం వల్ల ప్రజలకు నాణ్యమైన సేవలు అందుబాటులోకి రావడంతో పాటు సమయం, రవాణా ఖర్చు కూడా ఆదా అవుతుందని పేర్కొన్నారు. స్థానికంగా పెట్రోల్ పంప్ ఏర్పాటు కావడం వల్ల రైతులు, వాహనదారులు, వ్యాపారులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు.నిర్వాహకుడు బోయిని సమ్మయ్య మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన ఇంధన సేవలను పారదర్శకంగా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందిస్తామని చెప్పారు.ఈ



కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు, వ్యాపారవేత్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పెట్రోల్ పంప్ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

# దర్గా అభివృద్ధే లక్ష్యంగా కొత్త కమిటీ.. బిజీగిర్ షరీఫ్ దర్గా అధ్యక్షుడిగా మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ ఎన్నిక

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 12:**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బిజీగిర్ షరీఫ్ గ్రామంలో ఉన్న హజ్రత్ సయ్యద్ ఇంకేషాప్ అలీ రహ్మతుల్లాహ్ అలైహ్ దర్గా నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక గెస్ట్ హౌస్‌లో దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్, మహమ్మద్ అఫ్జలుద్దీన్ అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు.దర్గాకు చెందిన మొత్తం 48 కుటుంబాల ముజావర్లు బ్యాలెట్ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 48 ఓట్లలో మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్‌కు 27 ఓట్లు, మహమ్మద్ అఫ్జలుద్దీన్‌కు 21 ఓట్లు లభించాయి. దీంతో 6 ఓట్ల మెజారిటీతో మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి మహమ్మద్ ఇక్బాల్ అధికారికంగా



ప్రకటించారు.ఈ సందర్భంగా దర్గా ముతవల్లి మహమ్మద్ అక్బర్ అలీ మాట్లాడుతూ, నూతన కమిటీ మూడు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తిస్తుందని తెలిపారు. దర్గాకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు దర్గా అభివృద్ధికి కృషి చేయాలని, ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి దర్గా ప్రతిష్ఠను మరింత పెంపొందించాలని నూతన కమిటీకి సూచించారు.నూతన అధ్యక్షుడిగా



ఎన్నికైన మహమ్మద్ తౌఫీక్ హుస్సేన్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ముజావర్లందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దర్గా అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రాధాన్యత ఇస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల కార్యక్రమంలో దర్గా ముజావర్లు మహమ్మద్ అబ్దుల్ కరీం, షా హుసేన్, ఇమ్రాన్ హుస్సేన్, నయీముద్దీన్, సర్వర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు హక్కు పరిరక్షణే లక్ష్యం... ఎస్ఐఆర్ ఫారాలు తప్పనిసరిగా నింపాలి

ఎస్ఐఆర్ ఫామ్ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్

**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట, జూలై 12:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా జమ్మికుంట ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ ఫామ్ స్వీకరణ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ పరిధిలో 163 నుంచి 202 వరకు ఉన్న పోలింగ్ బూత్‌లకు సంబంధించిన ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. పట్టణంలో ప్రతి ఓటరికి ఏదో ఒక పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదై ఉంటుందని, ముందుగా తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) పోర్టల్‌లో తమ ఓటరు వివరాలను పరిశీలించి, సంబంధిత బూత్ స్థాయి అధికారిని (బీఎల్ఓ) సంప్రదించాలని



సూచించారు.ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ఫామ్‌ను సక్రమంగా నింపి సమర్పించాలని, ఓటు హక్కు పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు.ఫామ్ నింపడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ స్వయంగా ఫామ్ నింపి చూపిస్తూ పూర్తి అవగాహన కల్పించారు. దీంతో అక్కడికి వచ్చిన ప్రజలు ఆయన చొరవను



అభినందించారు.ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి రాము, సాయి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బీఎల్‌ఓలు, ఆర్‌పీలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.